క్లుప్తంగా

శ్రీవేంకటేశ్వరస్వామికి విశేష పూజలు



బీఎన్‌కండ్రిగ: విశేషాలంకరణలో స్వామివారు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణి, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాల్లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవమూర్తులను కూడా ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పందరి భజనతో బుచ్చినాయుడుకండ్రిగ ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడింది.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

సత్యవేడు: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ 2024కు 10వతరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ ఉషాదేవి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి 25 తేదీ వరకు కళాశాలలో శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7780319955, 8179433557 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

4న కుంభాభిషేకం



నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ మందిరం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పార్లపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ మందిరం కుంభాభిషేకం ఏప్రిల్ నాలుగో తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మందిర నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయని, గ్రామస్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం

నాగలాపురం: సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకే ప్రజలు పట్టం కట్టాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. నాగలాపురం సచివాలయ పరిధిలోని ఉత్తరపు కోటవీధిలో శనివారం జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్ ఆధ్వర్యంలో 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. బూత్ కన్వీనర్లతో ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించి కర పత్రాలను అందించారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. మార్కెట్ కమిటీ సభ్యుడు కులశేఖర్, 8వ వార్డు మెంబరు గౌతమ్, నాయకులు దేశన్, దయాలన్, కరుణాకర్‌రెడ్డి, దయాలన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దొడ్లమిట్టలో ఎన్నికల ప్రచారం

రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీలో ఆదివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. దొడ్లమిట్ట, అరుంధతీవాడ, రాజీవ్‌గాంధీ కాలనీ, ఎస్సీ కాలనీ, గొల్లపల్లె, చెంగారెడ్డి పల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్ తెలిపారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు, గ్రామ కమిటీ, బూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి



శిక్షణలో పాల్గొన్న మహిళా రైతులు, వర్సిటీ అధికారులు, విద్యార్థులు

తిరుపతి సిటీ: ఎస్వీ వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం మహిళా రైతులకు తేనెటీగలు, పట్టు పురుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన తేనెటీగలు, పట్టు పురుగుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. ఇవి ఆదాయ వనరులను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. వీటి ఉత్పత్తులకు మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉందన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన మహిళా రైతులకు తేనెటీగల పెంపకంతో పాటు, ఉత్పత్తి పెరుగుదలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగం అధ్యాపకులు ఎం.రాజశ్రీ, వి.చలం, బీఎల్ మనీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం జగనన్నకే సాధ్యం

రేణిగుంట: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం, పేదరికం నిర్మూలన జగనన్నకే సాధ్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ శ్రీనివాసపురం, ఇందిరానగర్, బీసీ కాలనీ గ్రామాల్లో శనివారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా..? అని అడిగారు. నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని అభ్యర్థించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో తోడుగా ఉంటున్నారన్నారు. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూనే, మరో పక్క తన సొంత నిధులతో అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టారన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో అమలు కాని సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేశారన్నారు.

ప్రజలే ప్రచార అస్త్రాలు

నియోజకవర్గంలో ఐదేళ్లపాటు కనిపించని ప్రతిపక్ష నాయకులు నేడు ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలను మాయమాటలతో మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలు టీడీపీ పాలన, జగనన్న పాలనను భేరీజు వేసుకుని ఓటు అనే ఆయుధంతో ఎండగట్టాలని శ్రీవాణిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఏ ఒక్కరూ అందుబాటులో లేరని ఆరోపించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అండగా ఉంటూ రూ. కోట్ల విలువ చేసే సహాయ కార్యక్రమాలు చేశారని తెలిపారు. మధుసూదన్‌రెడ్డికి రేణిగుంట మండలం గత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీని నిచ్చిందని, మళ్లీ ప్రజలు నిండైన దీవెనలతో అత్యధిక మెజారిటీని అందించి గెలిపిస్తే మరింత బాధ్యతతో అభివృద్ధిని చేసి చూపుతారని భరోసా ఇచ్చారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలే వైఎస్సార్ సీపీకి స్టార్ క్యాంపైనర్లని ఆమె తెలిపారు. రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, మన్యం శ్రీనివాసులురెడ్డి, సందీప్‌రెడ్డి, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కస్తూరి, ఉప సర్పంచ్ సుబ్బరత్నమ్మ, కృష్ణమూర్తి, జాన్‌బాబు, కన్నయ్య, నగేషం, ఖదీర్, సుబ్బరామయ్య, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, రాజేంద్ర, యుగంధర్, త్యాగరాజులు, మహేష్, గణేష్, సుబ్రమణ్యం, వెంకటేష్, గోపాలయ్య, బుజ్జమ్మ, స్వర్ణలత, రఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.



కరకంబాడి పంచాయతీ ఇందిరానగర్ ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి



ఓ దుకాణంలో బోండాలు కాలుస్తున్న శ్రీవాణిరెడ్డి

సామాజిక న్యాయానికి బాబు తిలోదకాలు

- అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు వెన్నుపోటు
- బీసీ నేత మల్లికార్జున్‌గౌడ్ ధ్వజం

శ్రీకాళహస్తి: టికెట్ల కేటాయింపులో బీసీలకు చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడిచారని వైఎస్సార్ సీపీ బీసీ సంఘం నాయకుడు మల్లికార్జున్‌గౌడ్ తీవ్రంగా ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలపై చంద్రబాబునాయుడు మొసలికన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. పొత్తులో భాగంగా టీడీపీ అభ్యర్థులకు 144 అసెంబ్లీ సీట్లకు గాను కేవలం 34 మాత్రమే బీసీలకు కేటాయించారన్నారు. తన సామాజిక వర్గానికి ఏకంగా 32 సీట్లు ఇచ్చారని తెలిపారు. బీసీలకు సమానంగా కమ్మ సామాజిక వర్గం నేతలు దాదాపు అన్ని జిల్లాల్లో సీట్లు దక్కించుకున్నారని పేర్కొన్నారు. మైనారిటీలకు నామమాత్రంగా 3 సీట్లు ఇచ్చి సరిపెట్టారని ఆరోపించారు. న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను కూడా పొత్తులో భాగంగా వదిలేయడంతో టీడీపీలోని ముస్లిం నేతలు ఆందోళన చెందుతున్నారన్నారు. కాపు సామాజిక వర్గానికి అన్యాయం చేసిన చంద్రబాబు కేవలం తొమ్మిది సీట్లు మాత్రమే కేటాయించారంటే వారిపై ఆయనకు ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థమవుతుందని పేర్కొన్నారు. ఎంపీ సీట్లలోనూ ఇదే తీరులో బాబు తన సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారన్నారు. బీసీలకు తప్పనిసరి పరిస్థితుల్లో ఆరు ఇవ్వగా, తన సామాజిక వర్గానికి ఆరు ఇచ్చారన్నారు. పొత్తులో భాగంగా దక్కిన 17 ఎంపీ స్థానాల్లో కాపులకు బాబు ఒక్కసీటు ఇవ్వకపోవడం ఆయన నైజాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు సామాజిక న్యాయాన్ని ఏ మాత్రం పట్టించుకోవడంలేదని దీనిని బట్టి చూస్తే అర్థమవుతోందన్నారు. 144 ఎమ్మెల్యే స్థానాల్లో ఓసీలు 78మంది, బీసీలు 34, ఎస్సీలు 24, ఎస్టీలు ఐదుగురు, మైనారిటీలు ముగ్గురు, టీడీపీ ఎంపీ టికెట్‌లను ఓసీలు ఎనిమిది మందికి, బీసీలు ఆరుగురు, ఎస్సీలు ముగ్గురికి ఇచ్చారని తెలిపారు. తన ప్రసంగాల్లో పేదల గురించి, సామాజిక న్యాయం గురించి డప్పు కొట్టే చంద్రబాబు రాజకీయంగా మాత్రం వారిని అణగదొక్కుతూనే ఉన్నట్లు మరోసారి రుజువైందన్నారు. ఈ విషయాన్ని టీడీపీలోని బీసీలందరూ గుర్తించి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మల్లికార్జున్‌గౌడ్ సూచించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



ఆలయం ముందు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ గణపతి సింఘ్వి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఐఏఎస్ అధి కారి రోహిణి సింధూరి, అయోధ్య రామజన్మ భూమి తీర్థ ట్రస్ట్ స్వామీజీలు సద్గురు శంకరాచార్య స్వామీజీ, వాసుదేవానంద సరస్వతి, స్వామీజీ జోషి ఉత్తరాఖండ్‌వారే దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

వేదోక్తంగా శనీశ్వరస్వామికి పూజలు



భక్తులతో మాట్లాడుతున్న పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు



ప్రత్యేక అలంకరణలో శనీశ్వరస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శ్రీశనీశ్వరస్వామికి శనివారం వేదోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సంతృప్తికర భోజనం

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నిత్యాన్నదానంలో నిత్యం సుమారు 7వేలమంది భక్తులకు అన్నదానం వితరణ చేస్తున్నట్లు, ప్రతి భక్తుడు సంతృప్తికరంగా భోజనం చేయాలని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన నిత్యాన్నదాన కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజనం ఎలా ఉందని భక్తులను అడిగి తెలుసుకున్నారు. వారు సంతృప్తికరంగా ఉందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు అవసరమైన ఏర్పాట్లును చేస్తున్నామన్నారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి



ప్రచారంలో అభివాదం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: పేద, బడుగు, బలహీన వర్గాల జగనన్న ప్రభుత్వం మళ్లీ రావాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని వైఎస్సార్ సీపీ తొట్టంబేడు ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె మండలంలోని అక్కుర్తి పంచాయతీ పరిధిలో పర్యటించారు. మహిళలు మంగళహారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన మేలును వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టసుఖాల్లో ప్రజలకు మధుసూదన్‌రెడ్డి తోడుగా నిలిచారని, కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారని, ఏ పార్టీ నాయకులు ప్రజల యోగక్షేమాలను ఆలోచించకపోయినా, ఇంటికి పెద్ద దిక్కులా మధుసూదన్‌రెడ్డి నిలిచారని తెలిపారు. రూ.కోట్లు వ్యయం చేసి కరోనా సమయంలో మందులు, పండ్లు, కూరగాయాలు, సీ విటమిన్లు టాబ్లెట్‌లు, కోడిగుడ్లు ఇలా అనేక రకాలుగా అందించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించారని వివరించారు. అలాగే 30 ఏళ్లలో జరగని నియోజకవర్గ అభివృద్ధిని నాలుగున్నర ఏళ్లలో చేసి చూపించారని తెలిపారు. మరోసారి మధుసూదన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ, మరింత అభివృద్ధి చేస్తారని పవిత్రారెడ్డి పేర్కొన్నారు. నాలుగేళ్ల తర్వాత ఓట్లు కోసం వచ్చి కపట ప్రేమ చూపుతున్న నాయకుల మాటలను జనం నమ్మడం లేదని తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పయ్యాల కృష్ణారెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ భానుమూర్తి యాదవ్, ఎంపీటీసీ సభ్యులు రాములమ్మ, మిల్క్ సొసైటీ చైర్మన్ మధుసూదన్‌రావు, నాయకులు, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

సత్యవేడు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి గుణశేఖర్ తెలిపారు. శనివారం మండలంలోని కాళమనాయుడుపేట సచివాలయ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్పంచ్ జయ అధ్యక్షతన ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి రుయా చిన్న పిల్లల వైద్యనిపుణులు వాసు, కంటి వైద్య నిపుణులు ఎం.దాసు 344మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఎనిమిది మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఎంపీహెచ్‌ఈఓ సుబ్రమణ్యం, సూపర్ వైజర్ నాగజ్యోతి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి గుణశేఖర్

నేడు సత్యవేడులో రాజేష్ ప్రచారం

సత్యవేడు: మండలంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం 9గంటలకు ఆరూరు, 10.30 రామచంద్రాపురం, 11 గంటలకు చెంగంబాకం, 11.30 కు గొల్లవారిపాళెం,12 గంటలకు అప్పయ్యపాళెం, 12.30కు మల్లవారిపాళెం వెస్టు, మధ్యాహ్నం 2 గంటలకు చెరివి, మూడు గంటలకు మాధనపాళెం, నాలుగు గంటలకు చిగురుపాళెం, 4.30కు కొల్లడం గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్‌కమిటీ సభ్యులు, గృహసారథులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేషన్ డీలర్లు ప్రచారంలో పాల్గొంటే చర్యలు





సత్యవేడు: మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజనేయులు, బుచ్చినాయుడుకండ్రిగ: మాట్లాడుతున్న తహసీల్దార్ మహ్మద్ అలీఖాన్

సత్యవేడు: రేషన్ డీలర్లు, మొబైల్ వాహన ఆపరేటర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. శనివారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం జరిగింది. తహసీల్దారు మాట్లాడుతూ ప్రజా పంపిణీ మొబైల్ వాహనాన్ని రేషన్ డోర్ డెలివరీకి మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఎన్నికల ప్రచారాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనంపై నాయకుల ఫోటోలు కనిపించకుండా వైట్ షీట్‌తో కవర్ చేయాలని, డీలర్లు ఇంటిపై జెండాలు, గోడలపై పార్టీ పోస్టర్లు ఉండకూడదని తెలిపారు. ఎన్నిల సంఘం నియమావళిని పాటించాలని సూచించారు. డీటీ రవిచంద్ర, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా ఇవ్వాలి

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని చౌకదుకాణాల డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దారు పటాన్ మహ్మద్ అలీఖాన్ తెలిపారు. శనివారం ఆయన తహసీల్దారు కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ చౌకదుకాణాలలో సరుకుల పంపిణీపై గ్రామాల్లో దండోరా వేయాలన్నారు. సకాలంలో ఎండీయూ ఆపరేటర్లు సరుకులను కార్డుదారులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీటీ చంద్రబాబునాయుడు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైంది





వరదయ్యపాళెం: సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు, ఏర్పేడు: సన్మానం అందుకున్న హెచ్‌ఎం ప్రసాద్ దంపతులు

వరదయ్యపాళెం: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని ఎంఈఓ సరస్వతి తెలిపారు. మండలంలోని కారిపాకం గిరిజనకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు టి.సింహాద్రి, బి.జగదాంబ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. పలువురు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఎంఈఓ-2 గున్నయ్య పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు పదవీ విరమణ సత్కారం

ఏర్పేడు: మండలంలోని పంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీప్రసాద్ ఉద్యోగ విరమణ సత్కారం శనివారం ఘ నంగా జరిగింది. పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడి దంపతులను పూలమాలలు, శాలువలతో సన్మానించి, జ్ఞాపికలను బహూకరించారు. ప్రధానోపాధ్యాయులు సునీత, నిర్మల్‌కుమార్, రాజవేలు, విద్యార్థులు పాల్గొన్నారు.